ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- మొత్తం పోలింగ్ శాతం 90.40
- జోగులాంబ-గద్వాల్ జిల్లాలో అత్యధికంగా 97.15శాతం
- అత్యల్పంగా హైదరాబాద్ జిల్లాలో 82.25శాతం
- 16న ఓట్ల లెక్కింపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ టీచర్స్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తంగా పోలింగ్ 90.40 శాతం నమోదైంది. నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ-గద్వాల్, నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల్లో 90 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాల్లో 80 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. అత్యధికంగా జోగులాంబ-గద్వాల్ జిల్లాలో 97.15 శాతం నమోదుకాగా, అత్యల్పంగా హైదరాబాద్ జిల్లాలో 82.25 శాతంగా నమోదైంది. టిఎస్ యుటిఎఫ్ నుంచి పాపన్నగారి మాణిక్‌రెడ్డి, పిఆర్‌టియు టిఎస్ నుంచి గుర్రం చెన్నకేశవరెడ్డి, పిఆర్‌టియు తెలంగాణ నుంచి కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, ఎస్‌టియుటిఎస్ నుంచి భుజంగరావు, బిజెపి నుంచి ఎవిఎన్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులు జి హర్షవర్ధన్‌రెడ్డి, అయినేని సంతోష్‌కుమార్, బిసిటిఎ నుంచి ఎస్ విజయ్‌కుమార్ ఇలా మొత్తం 21 మంది పోటీలో ఉన్నారు.

బ్యాలెట్ బాక్సులన్నీ సరూర్‌నగర్ స్టేడియంలోని స్ట్రాంగ్ రూమ్‌కు చేరుకున్నాయి. ఈ నెల 16వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచి ఓట్లను లెక్కించనున్నారు. ఒక్కరోజులోనే ఓట్ల లెక్కింపు పూర్తి చేయడానికి అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.

స్పెషల్ ఆఫీసర్ల నియామకం

ఈ నెల 16 ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎనిమిది మంది అదనపు కలెక్టర్లు, జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్‌ను కేటాయించారు. వీరిలో ఐదుగురు ఐఎఎస్ ఐదుగురు ఐఎఎస్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. కౌంటింగ్ హాల్-1కు పంకజ, సీతారామారావు, కౌంటింగ్ హాల్-2కు డి వేణుగోపాల్, ఎ నర్సింహ్మారెడ్డిని నియమించారు. వీరితోపాటు కౌంటింగ్ సిబ్బంది, స్టేషనరీ, బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రానికి తరలింపు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు అధికారులను కేటాయిస్తూ జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీచేశారు.

వికారాబాద్ జిల్లాలో 1890 ఓట్లకుగాను 1790 ఓట్లు పోలయ్యాయి. దోమ, బొంరాస్‌పేట, పెద్దేముల్ మండలాల్లో వందశాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ కేంద్రాలను వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి సందర్శించారు. అదనపు ఎస్‌పి మురళీధర్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. రంగారెడ్డి జిల్లాలో మొత్తం 9,186 మంది ఓటర్లు ఉన్నారు. వీరి కోసం 31పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 7,879 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీశ్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. వనపర్తి జిల్లా కిల ఘనపూర్‌లో 11 మంది ఓటర్లు ఉండగా.. 25 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు.

అధికారులు ఉన్నారు. వికారాబాద్ అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్, జోగులాంబగద్వాల్ జిల్లా అదనపు కలెక్టర్ అపూర్ చౌహాన్, నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ ఎం మనుచౌదరీ, నారాయణపేట్ అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్(ఎన్నికలు) పంకజ, మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ డి వేణగోపాల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ ఎ నర్సింహ్మారెడ్డి ఉన్నారు.

జిల్లా పేరు	ఓటర్ల సంఖ్య	పోలింగ్ శాతం
మహబూబ్‌నగర్	3461	87.75
నాగర్‌కర్నూల్	1822	93.96
వనపర్తి	1335	93.48
జోగులాంబగద్వాల్	877	97.15
నారాయణపేట్	664	93.77
రంగారెడ్డి	9186	86.90
వికారాబాద్	1890	94.76
మేడ్చల్-మల్కాజ్‌గిరి	6536	83.54
హైదరాబాద్	3949	82.25
మొత్తం	29,720	90.40

కుక్కల దాడిలో బాలుడు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భరత్ (ఫైల్)

కుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పుటాని తండా గ్రామపంచాయతీలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బానోతు రవీందర్ - సంధ్య దంపతుల చిన్న కుమారుడు భరత్ (5) గ్రామంలో ఆదివారం సాయంత్రం పిల్లలతో ఆడుకుంటుండగా వీధి కుక్కలు ఆ బాలుడిపై దాడి చేశాయి. గమనించిన స్థానికుల సమాచారంతో తల్లిదండ్రులు.. హుటాహుటిన, ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితిని గమనించిన వైద్యులు వెంటనే హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌కి తరలించాలని సూచించారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆర్‌టిసి బస్సులో బయలుదేరారు. సూర్యాపేట సమీపంలో బస్సులోనే ఆ బాలుడు మరణించాడు. అక్కడ నుంచి ఆ బాలుడిని స్వగ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు కలుముకున్నాయి. వీధి కుక్కలను చూసి గ్రామస్తులు ముఖ్యంగా పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న కుక్కలను నియంత్రించాలని కోరుతున్నారు.

FORM N0.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam --- 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME- TAX ACT, 1961)
RC/714/2019 06-03-2023
IDBI Bank Ltd., Danavaipeta Branch, Rajahmundry, East Godavari District
Versus
Sri Korrapati Anand Kumar & Others

To
(CD 1) Sri Korrapati Anand Kumar, S/o George,D.No.11-13-20, Kandikatla Vari Street, Bhimavaram Village, West Godavari District
(CD 2) Sri Manepalli Suryamanikyam, S/o Seshavataram,D.No.304L III, Jubliee Mills, Road No.78, Hyderabad, Telangana
(CD 3) Sri Manepalli Suryanarayana Gupta, S/o Manepalli Seshavatharam,D.No 18-10-11/2, Marellavari Street, Bhimavaram, West Godavari District
(CD 4) Sri Manepalli Seshavataram, S/o Suryamanikyam,D.No.304L III, Jubliee Hills, Road No.78, Hyderabad, Telangana
(CD 5) Smt T Srilatha W/o Venkata Raju,Flat No.605,Aparna Towers, Kondapur, Hyderabad, Telangana

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/17/2016 an amount of Rs.1,35,00,307/-** (Rupees One Crore Thirty Five Lakh Three Hundred Seven Only) along with pendentellite and future interest @ 13.25% p.a. with compounded yearly rests from **05/01/2016** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2.You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3.You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4.You are hereby ordered to appear before the undersigned on **20/04/2023 at 10:30 a.m.** for further proceedings.
5.In addition to the sum aforesaid you will be liable to pay,
(a)such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b)all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount
Given under my hand and the seal of the Tribunal, on this date: **06/03/2023**

(B.N.S.V.S.K.BANGARRAJU)
RECOVERY OFFICER

రక్తసిక్తమైన జాతీయ రహదారి

- పుల్లర్ లారీని ఢీకొన్న కారు
- అక్కడికక్కడే నలుగురు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జాతీయ రహదారి రక్తసిక్తమైంది. ముందు వెళ్తున్న ట్రాలా లారీని వెనుకవైపు నుంచి వేగంగా వచ్చి కారు ఢీకొనగా.. కారులో ఉన్న నలుగురూ అక్కడికక్కడే మృతిచెందారు. ఈ విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి మండలంలోని చంద్రయాన్‌పల్లి శివారులో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. డిచ్‌పల్లి సిఐ మోహన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రలోని కొండల్ వాడికి చెందిన నిరడి గణేష్ (28), ఆయన సోదరుడు నిరడి ఆదిత్య (25) అదే గ్రామానికి చెందిన మరో స్నేహితుడు ప్రకాష్ (28) కొంతకాలంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నివాసముంటున్నారు. నిరడి గణేష్ జిల్లా కేంద్రంలో మొబైల్ షాప్ నిర్వహిస్తున్నారు. దుకాణానికి కావాల్సిన సామగ్రి కోసం జిల్లా కేంద్రంలోని దుబ్బా ప్రాంతానికి చెందిన సాయిరాం (27)తో కలిసి ఆదివారం కారులో హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో చంద్రయాన్‌పల్లి 44వ జాతీయ రహదారిపై కారు ముందు వెళ్తున్న భారీ మల్టీ ఎక్స్‌ఎల్ పుల్లర్ లారీని వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. వేగం తీవ్రతకు కారు నుజ్జునుజ్జయింది. కారులో ఉన్న నలుగురూ ఘటనా స్థలంలోనే మృతిచెందారు. ఘటనా స్థలాన్ని నిజామాబాద్ ఎసిపి కిరణ్ కుమార్, సిఐ మోహన్, డిచ్‌పల్లి ఎస్ఐ కచకాల గణేష్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. కారులో ఇరుక్కున్న మృతదేహాలను టోల్ ప్లాజా సిబ్బంది సాయంతో వెలికి తీసి పోస్ట్‌మార్టంకు పంపించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా భారీ లారీని రహదారిపై నడిపి నలుగురు మృతికి కారణమైన లారీ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని మృతుడు గణేష్ తండ్రి నిరడి హన్మాండ్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

కన్నతండ్రి సజీవ దహనం

- ఆస్తికోసం కూతుళ్ల ఘాతుకం?
- అర్ధరాత్రి వేళ.. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించిన పోలీసులు
- ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల నిరసన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆస్తికోసం కూతుర్లు దారుణానికి ఒడిగట్టారు. కన్నతండ్రి అని చూడకుండా ఏకంగా సజీవ దహనం చేశారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కొప్పుల ఆంజనేయులుకు (70) ముగ్గురు కుమార్తెలు. కుమారుడు కొన్ని రోజుల కిందట తన వ్యవసాయ పొలంలో ఆత్మహత్య చేసుకున్నాడు. కూతుళ్లు సరిగ్గా చూసుకోకపోవడంతో ఆంజనేయులు రెండో పెళ్లి చేసుకున్నారు. కాగా, కొద్దిరోజులుగా కూతుర్లు తమకు ఆస్తి ఇవ్వాలని ప్రతిరోజూ గొడవ చేస్తుండేవారు. ఆదివారం చిన్న కూతురు బిడ్డ వివాహ విందు కార్యక్రమం జరగగా ఆదివారం మధ్యాహ్నం సమయంలోనే తండ్రిని చంపి ఇంటికి తాళం వేసి పథకం ప్రకారం వివాహం విందుకు వెళ్లినట్టు గ్రామస్తులు పేర్కొంటున్నారు.

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

వివాహ విందు నుంచి వచ్చిన అనంతరం పెట్రోల్ పోసి ఇంటికి నిప్పు పెట్టినట్టుగా గ్రామస్తులు గుర్తించడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు జెసిబి సహాయంతో ఇంటిని కూల్చేశారు. మాంసం ముద్దతో ఉన్న ఆంజనేయులు మృతదేహాన్ని బయటకు తీశారు. తల, మొండెం వేరువేరుగా ఉండటంతో హత్య చేసినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కాగా అర్ధరాత్రి సమయంలో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించడంపై గ్రామస్తులు, బంధువులు ఆందోళన చేపట్టారు. ఎస్ఐని విధుల నుంచి వెంటనే తొలగించాలని మృతుని ఇంటి ఎదుట ధర్నా చేపట్టారు. సంఘటనపై ఎస్ఐని సస్పెండ్ చేస్తామని డిఎస్‌పి హామీ ఇవ్వడంతో గ్రామస్తులు, కులస్తులు ఆందోళన విరమించారు. కాగా అంజనేయులు అన్న కొడుకు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

కార్మిక, కర్షకులకు బిజెపి వ్యతిరేకం..

- జూలకంటి
- ఏప్రిల్ 5న చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని రైతు సంఘం కార్యాలయంలో సోమవారం సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వచ్చేనెల ఐదున నిర్వహించబోయే ఛలో ఢిల్లీ పోస్టర్‌ను అవిష్కరించారు.

ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ప్రధాన సమస్యలను పరిష్కరించకుండా మోసం చేస్తోందని విమర్శించారు. పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా, రుణమాఫీ చేయకుండా మోసం చేసిందని తెలిపారు.దీంతో అప్పుల పాలైన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించడానికి మోడీ సర్కారు కుట్రలు పన్నుతోందని విమర్శించారు. విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించే చర్యలో భాగంగా విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చి, మోటార్లకు మీటర్లు పెట్టి రైతులకు ఉచిత కరెంటు లేకుండా చేయడానికి కేంద్ర సర్కార్ ప్రయత్నిస్తోందని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులను కష్టాల్లోకి నేడుతున్నదని విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ రైతులకు ఒకేసారి రుణమాఫీ చేయాలని, 60 ఏళ్లు పైబడిన వారందరికీ పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలనీ, అటవీ పరిరక్షణ చట్టం సవరణల్లోని నిబంధనలు ఉపసహరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలనీ, ఎన్ఆర్ఇజిఎస్ స్కీమ్‌ను విస్తరించి రోజుకు రూ.600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలను చెల్లించాలని, జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పెన్షన్ రూ.10వేలు చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అగ్ని పథ్ స్కీమును రద్దు చేయాలని, కాంట్రాక్టు పద్ధతిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి సాగర్, రాష్ట్ర నాయకులు శోభన్ మూడ్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎందరికో వెలుగునిస్తున్న కెసిఆర్

- మహిళల కంటి పరీక్షలకు అపూర్వ స్పందన
- రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'సిఎం కెసిఆర్ కంటి శిబిరం ఏర్పాటు చేసి ఎంతోమందికి మేలు చేస్తుర్రు.. ప్రయివేటు దవాఖానలకుపోతే లక్షల రూపాయలు కావాలి. మేం ఎలా పెడతాం. అందుకే కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్నాం..' అంటూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ పాత మున్సిపల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరానికి వచ్చిన మహిళలు మంత్రి హరీశ్‌రావుకు తెలిపారు. గజ్వేల్ పాత మున్సిపల్‌లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం మంత్రి తనిఖీ చేశారు. అక్కడ కూర్చున్న మహిళలతో ముచ్చడించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం నెరవేరాలన్నారు. ప్రతి ఇంటిలో వెలుగు నింపేందుకు ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తీసుకొచ్చారని తెలిపారు. ప్రజలు కంటి పరీక్షలు చేయించుకుంటే వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని, కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో మంచి కార్యక్రమాన్ని తలపెట్టినప్పుడు అందరూ చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ముజామిల్ ఖాన్, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ రాజమౌళి, వైస్ ఛైర్మెన్ జాకీర్, స్థానిక కౌన్సిల్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధుతు, జిల్లా వైద్యాధికారి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

కాళేశ్వరం అవినీతిపై కేంద్రం స్పందించాలి

- వైఎస్ షర్మిల

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల్లో జరిగిన అవినీతిపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని వైఎస్‌ఆర్‌టిపి అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. హైదరాబాద్ లోటస్‌పాండ్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆమె విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతమంటూ కెసిఆర్ తెలంగాణతో పాటు దేశ ప్రజలను మోసం చేశారని విమర్శించారు.దీనిపై విచారణ జరిపించాలని కోరుతూ మంగళవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. కాళేశ్వరం పేరిట రూ. 70 వేల కోట్ల అవినీతితో 2జీ, కోల్ గేట్ కు తీసిపోని స్కాం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.

FORM N0.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam --- 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME- TAX ACT, 1961)
RC/1042/2019 19-01-2023
IDBI Bank Ltd., Danavaipeta Branch, Rajahmundry, East Godavari Disrict
Versus
Smt. Manepalli Sunitha & Others

To
(CD 1) Smt. Manepalli Sunitha, S/o Seshavataram,Plot No.304, L-3, Road No.78, Jubliee Hills, Hyderabad
(CD 2) Sri Manepalli Seshavataram, S/o Suryamanikyam, D.No.304L- III, Jubliee Hills, Road No.78, Hyderabad
(CD 3) Sri Manepalli Suryamanikyam, S/o Seshavataram, D.No.304L- III, Jubliee Hills, Road No.78, Hyderabad
(CD 4) M/s Arunodaya Green Fuels Ltd., Rep by its Director, Plot No.304-L-III, Road No.78, Jubliee Hills, Hyderabad

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/427/2016 an amount of Rs.1,20,14,965/-** (Rupees One Crore Twenty Lakhs Fourteen Thousand Nine Hundred Sixty Five Only) along with pendentellite and future interest @ 13.25% p.a. with yearly rests from **22/04/2016** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2.You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3.You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4.You are hereby ordered to appear before the undersigned on **13/04/2023 at 10:30 a.m**. for further proceedings.
5.In addition to the sum aforesaid you will be liable to pay,
(a)such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b)all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount
Given under my hand and the seal of the Tribunal, on this date: **19/01/2023**

(B.N.S.V.S.K.BANGARRAJU)
RECOVERY OFFICER

రేపటినుంచి ఇంటర్ పరీక్షలు

- విద్యార్థులు ఒత్తిడికి లోనుకావొద్దు : మంత్రి సబిత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షల నిర్వహణ కోసం ఇంటర్ బోర్డు అధికారులు సర్వంసిద్ధం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏర్పాట్లను పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 4,82,677 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 4,65,022 మంది కలిపి మొత్తం 9,47,699 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. రాష్ట్రంలో 1,473 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ప్రభుత్వ రంగ కాలేజీలు 614, ప్రయివేటు జూనియర్ కాలేజీలు 859 ఉన్నాయి. రాష్ట్రంలో 1,473 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 1,473 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 26,333 మంది ఇన్విజిలేటర్లు, 75 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, 200 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను ఇంటర్ బోర్డు నియమించింది. ఇంటర్ పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి సోమవారం హైదరాబాద్‌లో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఒత్తిడి, భయాందోళనలకు లోనుకాకుండా పరీక్షలకు హాజరై విజయం సాధించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా చూడాల్సిన బాధ్యత ఆయా యాజమాన్యాలతోపాటు అధ్యాపకులు, తల్లిదండ్రులకు ఉందని అన్నారు. పరీక్షలపై విద్యార్థులకున్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసి వారిలో మనోధైర్యాన్ని నింపాలని కోరారు. రాష్ట్రంలో బుధవారం నుంచి నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. జిల్లా స్థాయి కమిటీ ఛైర్మెన్లుగా కలెక్టర్లు బాధ్యతతో వ్యవహరించి పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఇంటర్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలతోపాటు విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు, తాగునీరు, ఓఆర్‌ఎస్ అందుబాటులో ఉంచాలని కోరారు. పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులు సకాలంలో చేరేందుకు వీలుగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ సమయంలో తలెత్తే సమస్యలకు సత్వర పరిష్కారం లభించే విధంగా ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు వాటిని మానిటరింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలు సమర్థవంతమైన రీతిలో, పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. పరీక్షల సమయంలో విద్యుత్‌కు ఆటంకం కలగకుండా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం విద్యార్థులకు కల్పించామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థుల్లోని ఒత్తిడిని తగ్గించడానికి కౌన్సిలర్ల ద్వారా వారికి మోటివేషన్ ఇప్పించి పరీక్షలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయించాలని కోరారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి సబిత

FORM N0.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam --- 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS &BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME- TAX ACT, 1961)
RC/776/2019 06-03-2023
IDBI Bank Limited, Danavaipeta Branch, Rajahmundry, E.G.District
Versus
Smt Godi Krishnaveni & Others

To
(CD 1) Smt Godi Krishnaveni, W/o Godi Satyanarayana,D.No.3-200, Chollangi Peta, Tallarevu, East Godavari District
(CD 2) Sri Godi R Sundar Kumar, S/o Godi Satyanarayana,D.No.3-200, Chollangi Peta, Tallarevu, East Godavari District
(CD 3) Sri Godi Kishore Bharani, S/o Godi Satyanarayana,D.No.3-200, Chollangi Peta, Tallarevu, East Godavari District
(CD 4) Godi Tittu, Being Minor Rep by his mother and natural guardian, Smt Godi Krishnaveni, W/o Godi Satyanarayana, D.No.3-200, Chollangi Peta,Tallarevu, East Godavari District
(CD 5) Sri Mannepalli Suryamanikyam, S/o M Seshavatharam, D.No.304 L.,III Jublie Hills, Road No 78, Hyderabad-500033
(CD 6) Sri Mannepalli Seshavataram D.No.304 L.,III Jublie Hills, Road No 78, Hyderabad-500033

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/420/2016 an amount of Rs.1,03,25,792/-** (Rupees One Crore Three Lakh Twenty Five Thousand Seven Hundred Ninety Two Only) along with pendentellite and future interest @ 13.25% p.a. with yearly rests from **22/04/2016** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2.You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3.You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4.You are hereby ordered to appear before the undersigned on **20/04/2023 at 10:30 a.m**. for further proceedings.
5.In addition to the sum aforesaid you will be liable to pay,
(a)such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b)all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount
Given under my hand and the seal of the Tribunal, on this date: **06/03/2023**

(B.N.S.V.S.K.BANGARRAJU)
RECOVERY OFFICER

FORM N0.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam --- 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS &BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME- TAX ACT, 1961)
RC/907/2018 06-03-2023
IDBI Bank Ltd., Danavaipeta Branch, Rajahmundry, East Godavari District
Versus
Sri Manepalli Suryamanikyam & Others

To
(CD 1) Sri Manepalli Suryamanikyam, S/o Seshavataram,D.No.304L III, Jubliee Hills, Road No.78, Hyderabad, Telangana
(CD 2) Sri Manepalli Suryanarayana Gupta, S/o Manepalli Seshavatharam,D.No 18-10-11/2, Marellavari Street, Bhimavaram, West Godavari District
(CD 3) Sri Manepalli Seshavataram, S/o Suryamanikyam,D.No.304L III, Jubliee Hills, Road No.78, Hyderabad, Telangana
(CD 4) Sri Manepalli Seshavataram, Sri Suryamanikyam,D.No.304L III, Jubliee Hills, Road No.78, Hyderabad, Telangana
(CD5)Smt Manepalli Mangatayaru, W/o Manepalli Suryamanikyam, D.No. 304, L-3, Road No.78, Jubilee Hills, Hyderabad
(CD 6) Smt. Manepalli Sunitha, S/o Seshavataram,D.No.304, L-3, Road No.78, Jubliee Hills, Hyderabad
(CD 7) Sri Adabala Lakshmi Narayana, S/o A. Suryanarayana,D.No.2-15, Yanamandru Village, Bhimavaram Mandal, West Godavari District

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/297/2016 an amount of Rs.5,51,07,916/-** (Rupees Five Crore Fifty One Lakhs Seven Thousand Nine Hundred Sixteen Only) along with pendentellite and future interest @ 13.75% p.a. with yearly rests from **16.03.2016** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2.You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3.You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4.You are hereby ordered to appear before the undersigned on **20/04/2023 at 10:30 a.m**, for further proceedings.
5.In addition to the sum aforesaid you will be liable to pay,
(a)such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(B)all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount
Given under my hand and the seal of the Tribunal, on this date: **06/03/2023**

(B.N.S.V.S.K.BANGARRAJU)
RECOVERY OFFICER

'బండి' మాటలు సిగ్గుచేటు

- టాక్ ఉపాధ్యక్షులు శుష్మణరెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సిఎం కెసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను యుకె తెలంగాణ అసోసియేషన్(టాక్) ఉపాధ్యక్షురాలు శుష్మణరెడ్డి ఖండించారు. ఒక పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడివి, ఎంపివి మహిళల పట్ల వ్యవహరించాలో, ఎలా మాట్లాడాలో తెలియకపోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో విమర్శలు హుందాగా ఉండాలని అభిప్రాయపడ్డారు. మహిళలను కించపరిచేలా మాట్లాడటం సమాజం సహించదని హితవు పలికారు. భాష రాకపోతే నేర్చుకోవాలని, ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని సూచించారు. అలాగే క్షమాపణ చెప్పాలని సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

విద్యుత్ ఉద్యోగుల ఆందోళనలు వాయిదా

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

వేతన సవరణ డిమాండ్ చేస్తూ ఆందోళనల బాట పట్టిన విద్యుత్ ఉద్యోగులు వాటిని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నట్టు తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జెఏసి చైర్మెన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకరరావు తెలిపారు. ఈ మేరకు సోమవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పిఆర్‌సిపై జెఏసి నేతలతో చర్చలు జరుగుతున్నందున ముందుగా నిర్ణయించిన ఆందోళనలను వారం రోజులపాటు వాయిదా వేస్తున్నామన్నారు. ఈ నెల 14వ తేదీ పాల్వంచ, 17న ఎన్‌పిడిసిఎల్ ఎదుట, 21న ఎస్‌పిడిసిఎల్ ఎదుట జరగాల్సిన ఆందోళనా కార్యక్రమాలు వాయిదా వేసినట్టు తెలిపారు. అయితే ఇక ఈ నెల 24న జరగాల్సిన విద్యుత్ సౌధ ముట్టడి కార్యక్రమం యధావిధిగా ఉంటుందని పేర్కొన్నారు.

నిరుద్యోగులతో చెలగాటం : ఎఐవైఎఫ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిరుద్యోగుల జీవితాలతో టిఎస్‌పిఎస్‌సి చెలగాటమాడుతున్నదని ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి విమర్శించింది. వెబ్‌సైట్ హ్యాకింగ్, పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వలీ ఉల్లా ఖాద్రీ, కె ధర్మేంద్ర సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురికావడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేయాలనీ, పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.

ఐక్యంగా ముందుకుసాగుతాం

- వచ్చే ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ కలిసి నిర్ణయాలు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

విస్తృత సమావేశంలో మాట్లాడుతున్న తమ్మినేని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వచ్చే ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ ఒకే రకమైన వైఖరితో నిర్ణయాలు తీసుకుంటాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. హైదరాబాద్‌లో సిపిఎం, సిపిఐ రాష్ట్ర నాయకుల సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో ఇరు పార్టీల రాష్ట్ర కార్యదర్శులు, నాయకులు పాల్గొని, రాష్ట్ర రాజకీయ పరిస్థితుల గురించి చర్చించినట్టు చెప్పారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో తమ్మినేని మాట్లాడారు.

వచ్చే ఎన్నికల్లో, రాబోయే కాలంలో సిపిఎం, సిపిఐ ఉద్యమాలన్నింటిలో ఐక్యంగా ఉండాలని, ఒకే రకమైన వైఖరి తీసుకొని ముందుకు వెళ్లాలని రెండు పార్టీలు చర్చించి నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఏయే అంశాలపై ఉద్యమాలు చేయాలనే విషయాలన్నింటిలోనూ ఇరు పార్టీలు కలిసి ఐక్యత పాటిస్తామని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలు, మతోన్మాదాన్ని రెచ్చగొట్టే పద్ధతిని ఎండగట్టేందుకు ఈ నెల 17 నుంచి సిపిఎం ఆధ్వర్యంలో జనచైతన్య యాత్రకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మొదటి యాత్రను 17న వరంగల్‌లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ నెల 23న ఆదిలాబాద్‌లో రెండో యాత్రను పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రారంభిస్తారని, 24న నిజామాబాద్‌లో మూడో యాత్రను పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్ ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో బస్సు యాత్ర ఉంటుందని తెలిపారు. 29న హైదరాబాద్‌లో ముగింపు బహిరంగసభకు ప్రకాశ్ కారత్ హాజరవుతారని చెప్పారు. ఈ యాత్రలో సిపిఐ గ్రామస్థాయి కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. ఏప్రిల్, మే నెలల్లో సిపిఐ జాతాలు ఉన్నాయని, దానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఇరు పార్టీల జాతాల్లో పరస్పరం సహకరించుకోవాలన్నారు. ఏప్రిల్ 9న హైదరాబాద్‌లో సిపిఎం, సిపిఐ మొత్తం శ్రేణుల సమావేశంలో మండల కమిటీలు, జిల్లా కమిటీలు, రాష్ట్ర కమిటీలు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకత్వం మొత్తం సుమారు ఆరువేల నుంచి ఏడువేల మంది హాజరవుతారని తెలిపారు. ఇందులో రాజకీయ అవగాహన నిర్మాణం, కార్యకర్తల ఐక్యత ఎలా ఉండాలనే దిశా నిర్దేశం చేయడానికి సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజాతోపాటు రాష్ట్ర ఇన్‌చార్జీలు బివి రాఘవులు, కె నారాయణ హాజరవుతారని తెలిపారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఉద్యమాల రీత్యా, రాబోయే ఎన్నికల దృష్ట్యా ఈ సమావేశంలో తీసుకునే నిర్ణయాలు చాలా కీలకమవుతాయన్నారు. ఈ సమావేశంలో సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహా, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్ పాల్గొన్నారు.

గృహ రుణాలపై బిఒఎం వడ్డీ రేట్ల తగ్గింపు

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) గృహ రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించినట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఇంటి రుణాలపై 8.6 శాతంగా ఉన్న వడ్డీ రేటును 8.4 శాతానికి కోత పెట్టినట్లు పేర్కొంది. కొత్త వడ్డీ రేట్లు మార్చి 13 నుంచి అమల్లోకి వచ్చాయని వెల్లడించింది.

బ్యాంకింగ్ పరిశ్రమలోనే ఈ వడ్డీ రేటు తక్కువని బిఒఎం పేర్కొంది. రక్షణ రంగంలోని ఉద్యోగులు, పెన్షనర్లకు మరింత ఆకర్షణీయ వడ్డీ రేట్లతో గృహ రుణాలు అందిస్తున్నట్లు తెలిపింది. ప్రాసెసింగ్ ఫీజును కూడా రద్దు చేసినట్లు తెలిపింది

అక్కో నుంచి ప్లాటినం హెల్త్ ప్లాన్

హైదరాబాద్ : రిటైల్ వైద్య బీమా రంగంలోకి ప్రవేశించిన అక్కో ఈ రంగంలోకి రాణించడానికి సిద్ధమయ్యినట్లు ప్రకటించింది. ఇందుకోసం కొత్తగా రూ.10 లక్షల నుంచి అపరిమిత బీమా మొత్తంతో ప్లాటినం హెల్త్ ప్లాన్‌ను ఆవిష్కరించినట్లు వెల్లడించింది. జీరో కమిషన్, జీరో పేపర్ వర్క్, ఇన్‌స్టంట్ రెన్యూవల్, అదే రోజు క్లెయిమ్ సెటిల్‌మెంట్ తదితర సౌలభ్యాలు అందిస్తున్నట్లు పేర్కొంది.

అమితవ ముఖర్జీకి ఎన్‌ఎండిసి బాధ్యతలు

హైదరాబాద్ : దేశంలోనే అతిపెద్ద ముడి ఇనుప ఖనిజం ఉత్పత్తిదారు ఎన్‌ఎండిసి లిమిటెడ్‌కు డైరెక్టర్ (ఫైనాన్స్)గా ఉన్న అమితవ ముఖర్జీకి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు. కాస్ట్ ఎకౌంటెంట్ పూర్తి చేసిన అమితవ 1995 ఇండియన్ రైల్వేస్ ఎకౌంట్స్ సర్వీసెస్ బ్యాచ్‌కు చెందిన వారు. ఆయన డైరెక్టర్‌గా ఉన్న కాలంలో 2021-22లో ఎన్‌ఎండిసి రూ.25,882 కోట్ల టర్నోవర్‌తో రికార్డ్ సృష్టించింది. రూ.9,398 కోట్ల నికర లాభాలు సాధించింది. ఎన్‌ఎండిసిలో చేరక ముందు ఆయన 1997 నుంచి 2016 మధ్య రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్‌ఎల్)లో పని చేశారు. అనేక అవార్డులను పొందారు. 2006లో భారత రైల్వేలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన అధికారిగా నేషనల్ అవార్డ్‌ను పొందారు.

ఎమ్మెల్యేలకు ఎర కేసు...

- సిబిఐ దర్యాప్తుపై సుప్రీం స్టేటస్ కో
- విచారణ జులై 31కి వాయిదా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు ఎర వ్యవహారంపై నిర్ణయం తీసుకునే వరకు సిబిఐ విచారణ చేపట్టొద్దని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు స్టేటస్ కో (యథాతథ స్థితి కొనసాగడం) ఆదేశాలు ఇచ్చింది. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఎర వ్యవహారం కేసు విచారణను స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) నుంచి సిబిఐకి బదిలీ చేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం (పోలీసులు) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేష్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. తెలంగాణ పోలీసుల తరపు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే వాదనలు వినిపిస్తూ విచారణను సిబిఐకి అప్పగించడాన్ని వ్యతిరేకించారు. 'నేను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని అడిగాను. కేసును సిబిఐ స్వాధీనం చేసుకోలేదు' అన్నారు. దర్యాప్తుకు సంబంధించిన పత్రాలను తాము సిబిఐకి అందచేయలేదని తెలిపారు. బిజెపి తరపు సీనియర్ న్యాయవాది మహేష్ జెఠ్మలానీ వాదనలు వినిపించారు. 'కేసు కోర్టులో ఉండగా సిబిఐ విచారణ కొనసాగించకూడదు. అది నిరుపయోగంగా మారుతుంది. ఇది సాధారణ నియమం. విచారణ కొనసాగించొద్దు. లేదంటే మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంటుంది. మేము యథాతథ స్థితికి ఆదేశిస్తాం' అని ధర్మాసనం పేర్కొంది. కేసు తదుపరి విచారణను జులై 31కి వాయిదా వేసింది

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఒప్పందాన్ని అమలు చేయాలి

- హైదరాబాద్ ఎన్నికల సమావేశం వద్ద ధర్నా
- ఓటుహక్కు కల్పించాలి - బి మధు డిమాండ్
- నెలరోజుల్లో పరిష్కరిస్తాం- అధికారుల హామీ

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులతో యాజమాన్యం గతంలో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు సింగరేణిలో ఎన్నికలు నిర్వహించేందుకు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) సింగరేణి యాజమాన్యం, కార్మిక సంఘాలతో హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశం వద్ద వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు మాట్లాడుతూ గతేడాది సెప్టెంబర్ 26న జరిగిన ఒప్పందంలోని అన్ని అంశాలను అమలు చేయాలనీ, సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంట్రాక్ట్ కార్మికులకు ఓటు హక్కు కల్పించాలనీ, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందం అమలులో సింగరేణి యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికులకు 20 శాతం బోనస్ పెంపు విషయాన్ని నెల రోజుల్లో ప్రకటిస్తామని అంగీకరించిన యాజమాన్యం, ఐదు నెలలైనా దాన్ని అమలు చేయలేదన్నారు. సింగరేణి హాస్పిటల్స్‌లో కుటుంబ సభ్యులకు వైద్యం, ఇఎస్ఐ సౌకర్యం, జాతీయ, పండగ సెలవుల అమలు, సేల్ పీకింగ్, బెల్ట్ క్లీనింగ్ తదితర కార్మికులకు సెమిస్కిల్డు, స్కిల్డ్ వేతనాల చెల్లింపు, నర్సరీ కార్మికుల కనీస వేతనాలు, ప్రయివేటు సెక్యూరిటీ గార్డులకు కామన్ యూనిఫామ్, ఉచిత యూనిఫాం వంటి అంశాలేవీ అమల్లోకి రాలేదన్నారు.

అమెజాన్ నుంచి ఈకోడాట్ స్మార్ట్ స్పీకర్

హైదరాబాద్ : భారత్‌లో అలెక్సా ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అమెజాన్ సరికొత్త సౌండింగ్‌తో ఈకో డాట్ 5వ జనరేషన్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. ఇది అత్యంత స్పష్టమైన ధ్వనిని అందించనున్నట్లు పేర్కొంది. అమెజాన్‌లో అందిస్తున్న ఈ స్మార్ట్ స్పీకర్ ద్వారా వినియోగదారులు కేవలం తమ గొంతు వినియోగించి అలెక్సాను ఇంగ్లీష్, హిందీలో సంగీతం వినిపించడం, జోక్స్ వినిపించడం, గేమ్స్‌ప్లే చేయడం, స్మార్ట్ హోమ్ అప్లయెన్సస్‌ను నియంత్రించడం, టైమర్లను సెట్ చేయడం, లిస్ట్‌కు ఐటెమ్స్ జోడించడం, రిమైండర్లను సృష్టించడం, బిల్లు చెల్లింపులుచేయడం వంటివెన్నో చేయవచ్చని ఆ సంస్థ తెలిపింది. దీని ఆఫర్‌లో రూ.4,599కు అందిస్తున్నట్లు వెల్లడించింది

ప్రమోషన్ లేదు.. ఉద్యోగ భద్రతా లేదు

- హోంగార్డులకు గుర్తింపేది..?
- హెల్త్‌కార్డు, బీమా, పిఎఫ్, ఇఎస్ఐ వర్తించవు
- 30 ఏళ్ల సర్వీస్ ఉన్నా అక్కడే..
- చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న వైనం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'ఏ పోలీస్‌స్టేషన్‌కెళ్లినా గుమ్మం ముందు వారే ఉంటారు. పొద్దస్తమానం ఎండలో నిలబడతారు. పెద్దసార్ల నుంచి కానిస్టేబుళ్ల వరకూ ఆఫీసులో ఏ అవసరమొచ్చినా ఠక్కున గుర్తొచ్చేది వారే. 'ఏయ్ ఇటురా? చాయ్ తేపో... టిఫిన్ తేపో.. కోర్టుకెళ్లి ఈ కాఫీలు ఇచ్చిరా.. సమన్లు అందించి రాపో...' అని వచ్చే ఆదేశాలకు "ఎస్ సార్" అంటూ తలొగ్గాల్సిందే. ఇలా గొడ్డుచాకిరీ చేసినా ఛీత్కారాలు తప్పవు. పేరుకే ఒంటిపై యూనిఫామ్‌గానీ దక్కే గౌరవం అంతంతే. పర్మినెంట్ చేస్తారనే ఆశగా ఎదురుచూసినా చివరకు నిరాశే ఎదురవుతోంది. రిటైర్ అయితే ఒట్టి చేతులతో ఇంటికెళ్లాల్సిందే. ఇదీ రాష్ట్రంలోని హోంగార్డుల దుస్థితి.

రాష్ట్ర వ్యాప్తంగా 16 వేల మంది హోంగార్డులు ఉన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఇలా ఉన్నత చదువు చదివినవారే. వీరు సివిల్, ట్రాఫిక్, క్లూస్‌టీమ్, తదితర విభాగాల్లో తమ సేవలను అందిస్తున్నారు. ఖాకీ యూనిఫామ్ వేసుకుని కానిస్టేబుళ్లతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు. డ్రైవర్లుగా, ఆపరేటర్లుగా, బందోబస్తులు, నైట్ డ్యూటీలు, డ్రంకెన్ డ్రైవ్ చెకింగ్‌లు, రికార్డుల మేయింటనెన్స్‌లలో కీలక పాత్రపోషిస్తున్నారు. టీ అందించడం దగ్గరి నుంచి టప్పాలు, సమన్లతోపాటు అన్ని సేవలూ చేస్తున్నారు. హోంగార్డు ఇచ్చిన కీలక సమాచారంతో ఎన్నో సంచలనమైన కేసులు ఛేదించిన ఘటనలూ ఉన్నాయి. ఇంత చేసినా వీరి శ్రమకు తగ్గ గుర్తింపు దక్కట్లేదు. కానిస్టేబుళ్లకు వర్తించేవి ఏవీ వారికి దక్కట్లేదు. 2006కు ముందు.. రోజుకు రూ.75 చొప్పున నెలకు రూ.2,200 వేతనం ఇచ్చేవారు. అనేకసార్లు వినతులు ఇవ్వగా 2009 నాటికి రూ.ఆరు వేలకు పెంచారు. 2014లో రూ.12వేలకు, 2018లో రూ.18వేలకు పెంచారు. ఏడాదికి వెయ్యి రూపాయల వేతనం పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం హామీనిచ్చి అమలు చేస్తోంది. పిఆర్‌సి అందరిలాగా కాకుండా కేవలం రూ.20 వేలకే లెక్కగట్టి పెంచింది. దీంతో వారికి రూ.27,500 వేతనం దక్కుతోంది. ఈ వేతనం విషయం ఒక్కటే కొంత సానుకూల అంశం. వీరికి సెలవులు ఇవ్వడం లేదు. ఒక్కరోజు హాజరు కాకపోయినా వేతనంలో కోత విధిస్తున్నారు. దీంతో పెళ్లి, శుభకార్యాలకు, చావులకు, వ్యక్తిగత అవసరాలకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

రిటైర్డ్ అయితే ఒట్టి చేతుల్తోనే ఇంటికి..

డిపార్టుమెంట్‌లో హోంగార్డులుగా 30, 35 ఏళ్ల నుంచి పనిచేస్తున్నా ప్రమోషన్లు ఎరుగరు. సెక్యూరిటీ గార్డులకూ రిటైర్‌మెంట్ సొమ్ము అందుతున్న తరుణమిది. హోంగార్డులు మాత్రం ఉట్టి చేతులతో ఇంటికి వెళుతున్నారు. హెల్త్ కార్డులులేవు. పిఎఫ్, ఇఎస్ఐ, బీమా సదుపాయం అందట్లేదు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో మృచెందితే మాత్రమే ఆ సమయంలో బీమా సంస్థ నుంచి రూ.ఐదు లక్షలు బాధిత కుటుంబానికి చెల్లిస్తున్నారు. గుండెజబ్బులు, క్యాన్సర్ లేదా వివిధ దీర్ఘకాలిక రోగాలు, వివిధ కారణాలతో మృతిచెందితే అంతే సంగతులు. బాధిత కుటుంబం రోడ్డున పడాల్సిందే. డిపార్టుమెంట్ నుంచిగాని, ప్రభుత్వం నుంచిగానీ ఒక్క రూపాయి చెల్లించరు. తోటి హోంగార్డులే చందాలు వేసుకుని బాధిత కుటుంబానికి ఎంతోకొంత ఆర్థిక సహాయం చేస్తున్నారు.

హామీలు బుట్టదాఖలు..

పోలీస్ శాఖలో హోంగార్డులకు మంచి గుర్తింపు ఇస్తామని, పర్మినెంట్ చేస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం మాటలు నీటబుడగలయ్యాయి. ఆరోగ్య భద్రత కల్పిస్తామన్న హామీలు మరుగునపడ్డాయి. ఐదేళ్లు పూర్తి చేసిన హోంగార్డులకు వయస్సుతో సంబంధం లేకుండా (ఎస్‌పిఎ) స్పెషల్ పోలీస్ అసిస్టెంట్‌గా లేదా సివిల్ పోలీస్ కానిస్టేబుల్‌గా, పిటిఒ డ్రైవర్లుగా, ఎఆర్‌గాగాని, తెలంగాణ స్పెషల్ పోలీస్‌గా గుర్తించాలని, లేదా ఎస్‌పిఎఫ్‌లో విలీనం చేయాలని గతంలో హోంగార్డు నాయకులు ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. న్యాయమైన డిమాండ్లను పరిశీలిస్తామన్న ప్రభుత్వం ఆ తర్వాత పట్టించుకోలేదు. ఎన్నో సార్లు మంత్రులను, ఎమ్మెల్యేలను, అధికారులతోపాటు తెలిసిన వారికల్లా మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. రాబోయే ఎన్నికల్లోపైనా తమకు మంచి రోజులొస్తాయని హోంగార్డులు, వారి కుటుంబసభ్యులు ప్రభుత్వంపై ఎన్నోఆశలు పెట్టుకున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

కానిస్టేబుళ్లతో సమానంగా డ్యూటీలు చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని హోంగార్డులు మనవి చేస్తున్నారు. తమ సహచరులు చనిపోతే ఎంతో కొంత వేసుకుని బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగ భద్రతతోపాటు పిఎఫ్, ఇఎస్ఐ, ఆరోగ్యబీమా, హెల్త్‌కార్డు సదుపాయాన్ని కల్పించాలని పలువురు హోంగార్డులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే..
డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

హోంగార్డుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా హోంగార్డులకు సరైన గుర్తింపు లేదు, అవమానాలు ఎదుర్కొంటున్నారు. రేయనకా పగలనకా రోడ్లమీద గొడ్డుసాకిరీ చేస్తున్నారు. ప్రభుత్వ సేవల్లో, అధికారిక కార్యక్రమాల్లో హోంగార్డులు సేవలందిస్తున్నారు. అయినా వారికి ఉద్యోగ భద్రత లేదు. వారి సేవలను గుర్తించి ప్రమోషన్లూ వర్తింపజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వేలాది మంది కుటుంబాలు ఆధారపడిన హోంగార్డుల సమస్యలను గుర్తించి, వారితో చర్చించాలి. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఉద్యోగ భద్రతను, పిఎఫ్, ఇఎస్ఐతోపాటు తదితర సౌకర్యాలు కల్పించాలి.

గానాభినయ నవ రస గాయని విజయ లక్ష్మి

ప్రజాశక్తి-కల్చరల్

పాట పాడే వారు సాధారణంగా అభినయం చేయరు కానీ అభినయం చేస్తూ పాటను ఆలపించే నవరస గాయని విజయలక్ష్మి అని బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకులాభారణం కృష్ణమోహన రావు ప్రశంసించారు. అర్చన కల్చరల్ అసోసియేషన్ రాజతోత్సవాలు సందర్భంగా ప్రముఖ గాయని విజయ లక్ష్మికి ఘంటసాల పురస్కర ప్రదానోత్సవం సభ జరిగింది. ముఖ్య అతిధిగా కృష్ణమోహనరావు పాల్గొని విజయ లక్ష్మిని సత్కరించి మాట్లాడుతూ ఇరవై ఐదు సంవత్సరాలు ఘంటసాల పాటలనే పాడుతూ అర్చన చేస్తున్న వెంకటేశ్వరరావు ఇంటి పేరునే అర్చనగా చేసుకున్నారని పేర్కొన్నారు. వారినుంచి విజయలక్ష్మి సత్కారం పొందటం విశేషమన్నారు. వంశీ రామ రాజు, కిన్నెర సంస్థ రఘురాం లు మాట్లాడుతూ నలభై ఏళ్ల పైగా పలు వేదికలపై దేశవిదేశాల్లో తన పాటలతో శ్రోతలను విజయలక్ష్మి ఊర్రుత లూగించారని కొనియాడారు. వేదికపై గాయకులు వినోద్ బాబు, సురేఖ, సౌజన్యమూర్తులు రవీంద్ర రెడ్డి, కెవి రావు, ఎస్‌వి రామారావు తదితరులు పాల్గొన్న సభకు కవి హరి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు కార్యక్రమానికి తొలుత అర్చన వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, అఖిల తదితరులు మధురంగా పాటలను ఆలపించారు

బిసి గురుకులాల్లో ప్రవేశాలకు ఆన్ లైన్ దరఖాస్తులు

- గురుకుల కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బిసి గురుకులాల్లో 6,7,8 తరగతులు, ఇంటర్, డిగ్రీలో ఉన్న ఖాళీ సీట్లలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ మల్లయ్యభట్టు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. http://mjptbcwreis. telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. 6,7,8 తరగతులకు దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 20 చివరి తేదీ అనీ, మే రెండున హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని, మే పదిన పరీక్షను నిర్వహిస్తామంటూ వివరించారు. ఇంటర్, డిగ్రీ సీట్ల కోసం ఏప్రిల్ 16 చివరి తేదీ కాగా ఏప్రిల్ 20 నుంచి హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 29న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఆగష్టు 31నాటికీ అన్ని తరగతుల్లో అడ్మిషన్లు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వివరాలకు 040 - 23328266, 23322377 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

మార్గదర్శిపై కేసుల్లో కఠిన చర్యలు తీసుకోం

- రామోజీరావు, శైలజలకు హైకోర్టులో ఊరట

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో మార్గదర్శి చిట్ ఫండ్స్ సంస్థపై అక్కడి సిఐడి నమోదు చేసిన కేసుల వ్యవహారం తెలంగాణ హైకోర్టుకు చేరింది. ఎపిలో కేసుల నేపథ్యంలో ఇక్కడి హైకోర్టులో కేసు వేసేందుకు ఉన్న పరిధిపై ఉన్న చట్టబద్ధతను తేల్చుతామని ప్రకటించింది. విచారణను ఈనెల 20వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఎపి ప్రభుత్వం పిటిషనర్లపై చర్యలు తీసుకోబోమంటూ హామీ ఇవ్వాలనీ, లేనిపక్షంలో తామే మధ్యంతర ఉత్తర్వులిస్తామనీ ప్రకటించింది. ఈనెల 20వ తేదీ వరకు మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, రామోజీరావు, శైలజలపై చర్యలు తీసుకోబోమని ఎపి ప్రభుత్వ ప్లీడర్ గోవింద్‌రెడ్డి హామీ ఇచ్చారు. దీనిని న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి నమోదు చేసుకుని విచారణను ఈనెల 20వ తేదీకి వాయిదా వేశారు. ఏపీలో ఈనెల 10 తేదీన నమోదైన కేసుల దర్యాప్తులో భాగంగా అరెస్టు సహా బలవంతపు చర్యలు చేపట్టకుండా, హైదరాబాద్‌లోని తమ ప్రధాన కార్యాలయంలో తనిఖీలు చేపట్టకుండా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ రామోజీరావు, శైలజ వేసిన లంచ్‌మోషన్ పిటిషన్లను ఆయన సోమవారం విచారణ జరిపారు. నేరం జరిగినట్టుగా ప్రాథమికంగా ఆధారాలున్నాయని గోవింద్‌రెడ్డి చెప్పారు. తెలంగాణలో సోదాలు చేసే అధికారం ఏపీ పోలీసులకు లేదని పిటిషనర్ల సీనియర్ లాయర్ దుర్గాప్రసాద్ చెప్పారు. ఖాతాదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదనీ, అయినా తనిఖీలు చేయటం చట్ట వ్యతిరేమన్నారు. ఎఫ్‌ఐఆర్‌లో ఏ1గా రామోజీరావు, ఏ2గా శైలజ పేర్లున్నాయన్నారు. విచారణను ఈనెల 20వ తేదీకి వాయిదా వేశారు.

70 నియోజకవర్గాల్లో ఇంటింటికీ టిడిపి సక్సెస్

- కాసాని జ్ఞానేశ్వర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించి విజయవంతం చేయాలని పార్టీ నేతలను ఆ పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. సోమవారం వరకు 17 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో 70 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం ప్రారంభమైందని చెప్పారు. మిగతా 49 నియోజకవర్గాలలో వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఎలాంటి అలసత్వం వద్దని, నిర్ణీత గడువులోగా ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఎన్టీఆర్ భవన్ నుంచి పార్లమెంటు పరిశీలకులు, అసెంబ్లీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, ఇతర పార్టీ నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సోమవారం ఇంటింటికీ టిడిపికీ కార్యక్రమం పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కొన్ని పార్లమెంటు నియోజకవర్గాలలో పార్టీ కార్యక్రమం నిర్వహణలో ఆలస్యం చేయరాదని సూచించారు. ఎవరెవరు చొరవ తీసుకుంటున్నారు?.. ఎవరెవరూ సహకరించడంలేదో చెప్పాలంటూ ఆరా తీశారు. తెలంగాణలో పార్టీ పటిష్టత కోసం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ దిశగా అన్ని స్థాయిల నాయకులను సమన్వయం చేసుకోవడం ద్వారా కార్యక్రమాన్ని అంతటా విజయవంతం చేయాల్సిన బాధ్యత పార్లమెంట్ అబ్జర్వర్లు, అసెంబ్లీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్లపై ఉందన్నారు. నిర్ధేశించిన మేరకు ప్రతి గ్రామం, బస్తీలో పార్టీ జెండా ఆవిష్కరణ, ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టు పెట్టడం, టిడిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాల పంపిణీ, వార్డు స్థాయి నుంచి మండల, డివిజన్ స్థాయిలో పార్టీ కమిటీల నియామక ప్రక్రియ పక్కగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

రేపటినుంచి ఒంటిపూట బడులు

- ఉత్తర్వులు విడుదల

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్యాల్లోని అన్ని పాఠశాలల్లో బుధవారం నుంచి ఒంటిపూట బడులు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే ఎండల తీవ్రత వీపరీతంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఒంటిపూట బడులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల్లోనూ విద్యార్థులకు మధ్యాహ్నం 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం అందిస్తామని తెలిపారు. ఆ తర్వాత వారు ఇంటికి వెళ్తారని వివరించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో ప్రకటించారు. ఆర్జేడీలు, డిఇఒలు ఇందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏప్రిల్ 24వ తేదీ పాఠశాలలకు చివరి పనిదినమని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అదేరోజు నుంచి జూన్ 11వ తేదీ వరకు వేసవి సెలవులుంటాయని అకడమిక్ క్యాలెండర్‌లో ప్రకటించింది. పదో తరగతి పరీక్షా కేంద్రాలుండే బడుల్లో మధ్యాహ్న ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు తరగతులు నిర్వహించాలని కోరింది. రాష్ట్రంలో పదో తరగతి విద్యార్థులకు ఏప్రిల్ మూడు నుంచి 13వ తేదీ వరకు పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే.